ములుగు రూరల్ : పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న మంత్రి సీతక్క

బియ్యం పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు

మంత్రి దనసరి సీతక్క

ములుగురూరల్/గోవిందరావుపేట/వెంకటాపూర్/తాడ్వాయి, ఏప్రిల్ 2 : రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్నబియ్యాన్ని డీలర్లు, రైస్ మిల్లర్లు పక్క దారి పట్టించేందుకు యత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క హెచ్చరించారు. బుధవారం ఆమె జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మల్లంపల్లి మండలకేంద్రంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. సన్నబియ్యాన్ని కేవలం రాష్ట్రంలోనే అందిస్తున్నామని వివరించారు. అనంతరం కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో మంత్రి వెంట కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో వెంకటేశ్, డీసీఎస్‌వో షాఫైజల్‌హుస్సేనీ, సివిల్ సప్లై డీఎం రాంపతి, తహసీల్దార్ విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు. అలాగే, సర్దార్ సర్వాయిపాపన్న 315వ వర్ధంతిని జిల్లా సంక్షేమ భవనంలో అధికారికంగా నిర్వహించగా మంత్రి సీతక్క పాల్గొన్నారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ దివాకర, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, గౌడ సంఘం సభ్యులు ముంజాల భిక్షపతిగౌడ్, రాజేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, కుమార్‌గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సీతక్క జంగాలపల్లిలో జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే, గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలోని బీఎస్‌ఆర్ గార్డెన్‌లో బుధవారం స్వయం సహాయక సంఘాలతో అదనపు కలెక్టర్ సంపత్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కును అందించారు. ముందుగా చల్వాయి, గోవిందరావుపేట, పస్రా గ్రామాల్లోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీతక్క ప్రారంభించారు. కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ టీఎస్ దివాకర, సెర్ప్ సీఈవో దివ్య, పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డితోపాటు ఎంపీడీవో, డీపీఎం, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీని మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం 36మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో షా ఫైజల్ హుస్సేని, డీఎం డీఎస్‌వో రాంపతి, తహసీల్దార్ గిరిబాబు, ఎంపీడీవో రాజు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. తాడ్వాయి మండలకేంద్రంలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరీష్‌తో కలిసి మంత్రి సీతక్క గొత్తికోయలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. తమ గూడెంలలో అంగన్‌వాడీ సెంటర్లతోపాటు విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని గొత్తికోయలు సీతక్కను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. 26మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. సీతక్క వెంట తహసీల్దార్ సురేష్‌బాబు, పలు శాఖల అధికారులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న డీఎస్పీ సందీప్‌రెడ్డి

ములుగురూరల్, ఏప్రిల్ 2 : జిల్లా కేంద్రంలోని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌లో సైబర్ నేరాలపై పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ సందీప్‌రెడ్డి బెట్టింగ్ యాప్స్, ఐపీఎల్ టికెట్ నేరాల వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైన వారు టోల్‌ఫ్రీ నంబర్ 1930కు లేదా www.cybercrime.gov.in ఆన్‌లైన్ పోర్టల్‌లో రిపోర్టు చేయాలని సూచించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఆర్‌ఐలు స్వామి, తిరుపతి, వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, ఉమామహేశ్వర్, తేజస్వీ, స్వేత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

మహిళలకు శుభవార్త

★ శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహింది 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

PLOT FOR SALE



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- ఘనంగా వర్ధంతి

పాపన్న వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లు, కుల సంఘాల నాయకులు

భూపాలపల్లి రూరల్/గణపురం/టేకుమట్ల/కాటారం, ఏప్రిల్ 2 : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి హాజరై సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ పాపన్నగౌడ్ కుల, మత, జాతి విభేదా లు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరా టం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. 17వ శతాబ్దంలో ఆయన బహుజన రాజు గా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ కంకటి రాజవీరు, ముత్యాల రాజబాబు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం చెల్పూర్‌లోని సొసైటీ కార్యాలయ ఆవరణలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, సొసైటీ చైర్మన్‌లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్‌యాదవ్, వైస్‌చైర్మన్ కావటి రవీందర్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, మాజీ సర్పం చ్ కొత్త వెంకన్న, నాయకులు పాల్గొన్నారు. అలాగే గణపురం మండల కేంద్రంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం ఆవరణలో గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవిగౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, మోటపోతుల శివశంకర్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్యగౌడ్, గుర్రం తిరుపతిగౌడ్, పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. టేకుమట్ల మండల కేంద్రంతోపాటు వెలిశాల, పంగిడిపల్లి, పెద్దంపల్లి రేణుకాఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు కత్తి సంపత్‌గౌడ్, గునిగంటి మహేందర్‌గౌడ్, బొల్లికొండ రాజయ్య, దేశిని ఆనందంగౌడ్, బొంగోని సురేశ్‌గౌడ్, పైడిపల్లి కిరణ్‌గౌడ్, శంకర్‌గౌడ్, రాజయ్య గౌడ్, రవిగౌడ్, క్రాంతిగౌడ్, కరంచంద్‌గౌడ్ పాల్గొన్నారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజలింగు, రవీందర్, మల్లయ్య, స్వామి, తిరుపతి, రాజీర్, రాజబాపు, గణపతి, శంకర్, వెంకన్న, నాగయ్య, మహేశ్, కిరణ్, శ్రవణ్, శివ, రవికుమార్‌లు పాల్గొన్నారు.

గణపురం : నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కాటారం : నినాదాలు చేస్తున్న గౌడ సంఘం నాయకులు

టేకుమట్లలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : భూపాలపల్లి పట్టణంలో నేడు (గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని భూపాలపల్లి ఏఈ విశ్వాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని 11కేవీ మంజూరునగర్ ఫీడర్‌పైనున్న చెట్ల కొమ్మలు నరికివేస్తూ, మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆఫీస్, మంజూర్ నగర్, జీఎంఆర్ వెంచర్, వెంగళ్‌రావు వెంచర్, బీసీ కాలనీ, మాధవరావుపల్లి, కుందూరుపల్లి ప్రాంతాల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఎస్సై పోరిక లాల్ సింగ్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ కిరణ్‌ఖరే

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. బుధవారం సుదీర్ఘకాలం పోలీస్‌శాఖకు సేవలందించి విరమణ పొందుతున్న ఎస్సై పోరిక లాల్‌సింగ్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పూలమాల, శాలువాతో సత్కరించారు. బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేశ్, రత్నం, పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై లాల్ సింగ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మంగపేట, ఏప్రిల్ 2 : మండలంలోని కమలాపురం ఒరిస్సా కాలనీ సమీప విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద యాసం రామ్మూర్తికి చెందిన ఆవు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు కిందకి ఉండటం వల్ల ఆవుకు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు రామ్మూర్తి తెలిపారు. మృతి చెందిన ఆవు విలువ రూ.25వేలు ఉంటుందని, తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రామ్మూర్తి విద్యుత్ శాఖ అధికారులను వేడుకున్నారు. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయాలని స్థానికులు కోరారు.

మాట్లాడుతున్న సతీశ్

పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 2 : ఏజెన్సీలో పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ సతీశ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పెసా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన వీరభద్రవరం పెసా గ్రామ సభను రద్దు చేయాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తుర్స కృష్ణబాబు, తాటి రాంబాబు, సందీప్, మల్లయ్య, గోపి, సమ్మయ్య పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో క్షుద్రపూజలు

వెంకటాపూర్, ఏప్రిల్ 2 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించిన ఆనవాళ్లు గ్రామంలో కలకలం రేకెత్తిస్తున్నాయి. పాఠశాల గేటు ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, ఎండుమిర్చి పెట్టి ముగ్గుపోసి క్షుద్రపూజలు చేసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో స్థానికులు, విద్యార్థులు భయాందోళనకు గురువుతున్నారు. ఎస్సై జక్కుల సతీశ్ క్షుద్రపూజలు చేసిన ప్రాంతాన్ని పరిశీలించి ముగ్గులు చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నమ్మవద్దని అన్నారు. కావాలని ఆకతాయిలు ఇలా చేసి ఉంటారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ప్రభుత్వ కలప డిపోలో అగ్ని ప్రమాదం

మంటలకు ఆహుతి అయిన కలప దుంగలు

మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఏటూరునాగారం, ఏప్రిల్ 2 : స్థానిక ప్రభుత్వ కలప డిపోలో బుధవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అటవీశాఖ కార్యాలయం వెనుక వైపున ఉన్న కలప డిపోనకు పక్కనే అడవి కూడా ఉంది. అడవిలో నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చి కలప డిపోలోనికి వ్యాప్తి చెందినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.ఎండిన ఆకులు, చెట్ల మండలు ఉండడంతో గాలికి త్వరగా మంటలు వ్యాప్తి చెందా యి. దీంతో డిపోలో ఉన్న కలప దుంగలు సై తం నిప్పంటుకుని మంటల చెలరేగాయి. అటవీశాఖ అధికారులు అప్రమత్తమై మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. కలప డిపోలోకి వచ్చిన మంటలు అడవి నుంచి వచ్చినప్పటికీ అడవికి ఎలా నిప్పంటుకుందో తెలియకుండా ఉంది. డిపోతో పాటు పక్కనే ఉన్న అడవిలో ఉండే విష పురుగులు వేడికి బయటకు వచ్చే అవకాశాలు ఉండడం, అంతా చీకటిగా నెలకొనడంతో అటవీశాఖ అధికారులు భయాందోళన చెందినట్లు తెలుస్తోంది. డిపో లో పెద్దఎత్తున దుంగలు అంటుకోవడంతో మంటలు ఎక్కువగా వ్యాపించాయి. డిపోలో టేకు, జిట్రేగి, పెద్దేగి దుంగలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంలో కొన్ని దుంగలు కాలిపోయాయి అనేది తెలియరాలేదు. ములుగు, ఏటూరునాగారంలోని ఫైర్ స్టేషన్ల నుంచి ఫైరింజన్లను తెప్పించి మంటలు ఆర్పివేసే ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టామని ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ అప్సరున్నీసా తెలిపారు. అటవీశాఖ సిబ్బంది పూర్తిగా మంటలు ఆర్పివేసేందుకు యత్నం చేసినట్లు తెలిపారు. ఎంత విలువైన కలప దగ్ధమైందో గుర్తించాల్సి ఉందని అప్సరున్నీసా తెలిపారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

సామగ్రిని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, ఏప్రిల్ 2 : మండలంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మండలంలోని దేవరాంపల్లి గ్రామానికి చెందిన జిముడ దుర్గక్క అనే మహిళకు చెందిన ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలిపోయిం ది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయింది. బాధిత మహిళను పుట్ట మధూకర్ పరామర్శించి ఆమెకు బుధవారం నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, 25కిలోల బియ్యం అందజేశారు. అధికారులతో మాట్లాడి ప్రభు త్వం ద్వారా సాయం అందేలా చూడాలని కోరారు. మండలంలోని దేవరాంపల్లి గ్రామం లో బండి మధునయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. పరికిపల్లిలో శస్త్ర చికిత్స చేసుకున్న కొలుగూరి సమ్మయ్య, ఆదివారంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రత్న రమేశ్‌రెడ్డి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, బండం రాజమణి, శ్రీలక్ష్మిచౌదరి, కొండగొర్ల వెంకటస్వామి, సడువలి, చీమల వంశీ, మందల లక్ష్మారెడ్డి, దుర్గారావు, మహే శ్, శ్రీశైలం, మనోహర్, రాజయ్య, వంశీ, సమ్మయ్య బాపు, తిరుమల, బాణయ్య, రాజేంద్ర ప్రసాద్, బాపు, రాజేశ్ ఉన్నారు.

'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోవాలి

ఏటూరునాగారం/వాజేడు, ఏప్రిల్ 2 : రాజీవ్ యువ వికాసం స్కీం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఏటూరునాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, వాజేడు ఎంపీవో శ్రీకాంత్‌నాయుడు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ రూ.50వేల నుంచి రూ.4 లక్షల వరకు ఈ పథకం కింద పొందే అవకా శం ఉందన్నారు. యూనిట్ కాస్ట్ రూ. 50వేల లోపు ఉంటే వందశాతం సబ్సిడీ ఉంటుందన్నారు. రూ.50వేల నుంచి రూ. లక్ష వరకు అ యితే 90శాతం సబ్సిడీ, రూ.లక్ష నుంచి రూ. 2లక్షల వరకు 80శాతం, రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు 70శాతం సబ్సిడీపై యూనిట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరా రు. ఈనెల 14 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వ్యవసాయేతర పథకానికి దరఖా స్తు చేసుకోనే వారు 21నుంచి 55యేళ్ల వయ స్సు గలవారు అర్హులన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పథకంలో 21నుంచి60 యేళ్ల వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

కల్వర్టును ఢీకొని తుఫాన్ వాహనం బోల్తా

మధ్యప్రదేశ్ రాష్ట్ర కూలీలకు స్వల్ప గాయాలు

కూలీలను ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 2 : కల్వర్టును ఢీకొని తుఫాన్ వాహనం బోల్తా పడిన ఘటన బుధవారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 20 మంది వలస కూలీలు కొన్ని రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మిరపకాయలు ఏరడానికి వెళ్లారు. బుధవారం తుఫాన్ వాహనంలో తిరిగి వస్తున్న క్రమంలో రాంపూర్ గ్రామ సమీపంలో తుఫాన్ వాహనం బ్రేక్ పనిచేయకపోవడంతో రోడ్డు పక్కనున్న కల్వర్టును వేగంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అందులో ఉన్న కూలీలకు స్వల్పంగా గాయాలయ్యాయి. భూపాలపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలైన కూలీలను 108వాహనంలో వందపడకల ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

మిల్లింగ్‌లో 67శాతం బియ్యం ఇవ్వలేం

మంత్రి సీతక్కతో రైస్ మిల్లర్స్

ములుగు, ఏప్రిల్2(నమస్తేతెలంగాణ) : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లుల నుంచి మిల్లింగ్ ప్రక్రియలో 67శాతం సన్నబియ్యం ఇవ్వలేమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మంత్రి సీతక్కకు కలెక్టర్ టీఎస్ దివాకర సమక్షంలో స్పష్టం చేశారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మిల్లర్స్ ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. 67శాతం బియ్యం ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి సహకరించాలనే ఉద్దేశంతో వానాకాలంలో ధాన్యాన్ని దిగుమతి చేసుకొని సన్నబియ్యాన్ని అందించినట్లు తెలిపారు. కానీ ఎండ కాలం సీజన్‌లో సన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకొని రా బియ్యం ఇవ్వాలని అధికారులు చెబుతున్నారని, అధిక ఉష్ణోగ్రత, నీటి ఎద్దడి వలన రా మిల్లులలో మిల్లింగ్ ప్రక్రియలో తగిన మేరకు బియ్యం రావని తెలిపారు. నిజాయితీగా వ్యాపారం చేయాలనే ఉద్దేశంతో యాసంగి సీజన్‌కు సంబంధించి సన్నవడ్లను దిగుమతి చేసుకోలేమని మంత్రి తేల్చిచెప్పారు. స్పందించిన మంత్రి సీతక్క పౌర సరఫరాల మంత్రితోపాటు సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ కార్యదర్శి సహోదర్‌రెడ్డి, కోశాధికారి మోహన్ ఉన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిపై పోక్సో కేసు నమోదు

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 2 : బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వెంకటాపురం(నూగూరు) బీజేపీ మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. బెస్తగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు వద్దకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కూలీలు పనుల కోసం కుటుంబాలతో కలిసి వచ్చి రైతు ఇంటి వద్దనే ఉంటున్నారు. ఇందులో భాగంగా మార్చి 31వ తేదీన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బాలిక మంచినీటి బోరు వద్దకు తాగునీటి కోసం వెళ్లింది. నీరు తెచ్చుకునేందుకు బోరింగ్ వద్దకు వచ్చిన బాలికను అదే గ్రామానికి చెందిన బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ మీరు ఉండే రైతు ఇంటి వద్దకు తీసుకెళ్తానని చెప్పి తన ద్విచక్రవాహనంపై బాలికను ఎక్కించుకున్నాడని తెలిపారు. బాలికను రైతు ఇంటి వద్దకు తీసుకెళ్లకుండా అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్తుండగా గమనించిన సదరు బాలిక ద్విచక్రవాహనంపై నుంచి దూకి పరుగెత్తుతూ రైతు ఇంటి వద్దకు చేరుకుందని తెలిపారు. బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజశేఖర్‌పై పోక్సో కేసుతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కార్గో ద్వారా రాములోరి తలంబ్రాలు

మహదేవపూర్(కాళేశ్వరం), ఏప్రిల్ 2 : టీజీఎస్ ఆర్టీసీ ద్వారా భద్రాచల శ్రీసీతారాముల కల్యాణ తలంబ్రాలను బుక్ చేసుకున్న భక్తులకు ఇంటి వద్దకే వచ్చి అందజేయనున్నట్లు ఆర్టీసీ వీబీవో (విలేజ్ బస్ ఆఫీసర్) చంద్రమౌళి తెలిపారు. బుధవారం మండలంలోని భక్తులు ఎనమంద్ర రామన్‌రావు, జగన్మోహనాచార్యులతోపాటు పలువురులు కార్గోలో రాములోరి తలంబ్రాలను బుక్ చేసుకోగా వారికి రసీదులు అందజేశారు. కార్గో ద్వారా రాములోరి కల్యాణ తలంబ్రాలను రూ.151 చెల్లించి ముందస్తుగా బుక్ చేసుకోవాలని అన్నారు. భద్రాచల రాములోరి కల్యాణ మహోత్సవ వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేటి నుంచి భూసేకరణ గ్రామసభలు

కాటారం, ఏప్రిల్ 2 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణం కోసం ఆరు రెవెన్యూ గ్రామాల పరిధిలో సేకరించే భూములపై రెండ్రోజులు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఆదివారంపేట, గుమ్మళ్లపల్లి, ఒడిపిలవంచ, వీరాపూర్, రఘుపల్లి, జాదరావుపేట గ్రామాల్లో 45.39ఎకరాల సేకరణపై గ్రామసభల్లో అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నట్లు తెలిపారు. 3వ తేదీన గుమ్మళ్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారంపేట, గుమ్మళ్లపల్లి, ఒడిపిలవంచ గ్రామాలకు సంబంధించి, 4న రఘుపల్లి, జాదరావుపేట, వీరాపూర్ గ్రామాలకు సంబంధించి జాదరావుపేటలో గ్రామ సభ నిర్వహించనున్నామని, రైతులు హాజరుకావాలని కోరారు.

సాయన్న సేవలు మరువలేనివి

గణపురం, ఏప్రిల్ 2 : తెలంగాణ ఉద్యమకారుడు దివంగత సాయన్న సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో జరుగగా మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23ఏండ్లు సాయన్న బీఆర్‌ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామిగౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలసాని లక్ష్మీనరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివశంకర్‌గౌడ్, తంగెళ్లపల్లి వెంకట్, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో తనిఖీ

గోవిందరావుపేట, ఏప్రిల్ 2 : జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు బుధవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించారు. వ్యాక్సిన్‌ల నిల్వలను, మందులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి దుంపిల్లగూడెంకు చేరుకొని సబ్‌సెంటర్‌లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి

ములుగురూరల్, ఏప్రిల్ 2 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకుడు కుమ్మరి సాగర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం వేర్వేరుగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 400ఎకరాల భూముల విక్రయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నిరసన సందర్భంగా పోలీసులు లాఠీ చార్జి చేయడం అమానుషచర్య అని అన్నారు. ఆయా సమావేశాల్లో ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగపేట, ఏప్రిల్ 2 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 15మంది లబ్ధిదారులకు బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దెబ్బ తిన్న పైప్‌లైన్‌కు మరమ్మతు

వాజేడు, ఏప్రిల్ 2 : మండలకేంద్రానికి వెళ్లే రక్షిత మంచినీటి సరఫరాకు సంబంధించిన పైప్‌లైన్ దెబ్బతిన్నది. దీంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బుధవారం నాగారం జీపీ సిబ్బంది వడ్లూరి షణ్ముఖాచారి, సరబాబు, రింకుల ఆధ్వర్యంలో పైపులైన్‌కు మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గడ్డి మందు తాగి ఒకరి ఆత్మహత్య..

కాటారం, ఏప్రిల్ 2 : మండలంలోని దామెరకుంట గ్రామంలో బోరెం దుర్గయ్య(50) మద్యానికి బానిసై క్షణికావేశంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు.. కూలీ పనులు చేసుకొని జీవించే దుర్గయ్య నిత్యం మద్యం సేవించేవాడు. దుర్గయ్య భార్య ఇటీవల కూలీ పనులకు వెళ్లగా చేయి విరగడంతో ఇంటి వద్దే ఉంటోంది. భార్య అనారోగ్యాన్ని పట్టించుకోకుండా దుర్గయ్య మద్యం సేవిస్తూ డబ్బులను ఖర్చు చేసేవాడు. ఇలా మద్యం సేవిస్తే కుటుంబం ఎలా గడుస్తుందని, వివాహం చేయాల్సిన కూతురు ఉందని దుర్గయ్యను భార్య మందలించింది. ఈ క్రమంలో మద్యానికి బానిసైన దుర్గయ్య క్షణికావేశంలో మంగళవారం ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆంబులెన్స్‌లో భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. భార్య సారక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జేఎల్‌గా ఎంపికైన అభ్యర్థికి సన్మానం

ఏటూరునాగారం, ఏప్రిల్ 2 : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ పోస్టుకు ఎంపికైన మండలంలోని చిన్నబోయినపల్లికి చెందిన అజారుద్దీన్‌ను పలువురు బుధవారం సన్మానించారు. గతంలో మూడు ఉద్యోగాలు సాధించి చివరకు నాల్గో ఉద్యోగంలో జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక కావడంపై సహచరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు చిన్నబోయినపల్లిలోని లైబ్రరీ వద్ద గ్రంథాలయ నిర్వాహకులు ధూపాటి సతీశ్, సభ్యులు యూనస్, లయిమ్, చాంద్ పాషా, కవిత, రాజు సన్మానించారు. జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.